# సిరివెన్నెల సీతారామ శాస్త్రి గారి పైన కవిత

అంత్య ప్రాసలు అద్దడం అందరికీ తెలుసు గానీ
అంతరాలలోకి చూడడం ఎంతమందికి తెలుసు? మీకు తప్ప..
లయ తప్పక పదములను పరచడం ఎందరికో తెలుసు గానీ
లయ తప్పిన హృదయాలను సవరించడం ఎవరికి తెలుసు? మీకు తప్ప..

అందరి నిద్ర చెడగొట్టు సూరీడు, అందుకోమని మీకు గొప్పస్ఫూర్తి నిస్తాడు
సెలయేర్లు, పొలిమేర్లు చెబుతాయి మీకు, చెడువీడుమని చెప్పమని మాకు
మాతో మూగ నటించే చిరుగాలి, మీకే మంచి మాటలెందుకు చెప్పాలి?
ప్రకృతిభాషకు మీరు నిఘంటువా?, పరవశించి మిమ్ము పలకరించేను!

అంతులేని ప్రోజాక్ గని, అందమైన మీ సాహిత్యావని
చెరువంత ఆత్మీయత మీది, చెరగని దరహాసము మీది
పాట పాట కొక చక్కని మాట, మీరు మాకు పంచే తేనెల మూట
తెలుగు జాతి పుణ్య ఫలితం, వెలుగు మేటి సిరివెన్నెల కిరణం

by

Dr. Jayasankar,
Nephrologist
University of Utah
Salt Lake City, UT
USA

January 2010